## క్లుప్తంగా

### మజ్జిరాముడుపేటలో వైద్యశిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

రేగిడి: మండలంలోని మజ్జిరాముడుపేట రామమందిరం వద్ద ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యాధికారి అసిరినాయుడు రోగులను పరీక్షించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అప్పారావు, సర్పంచ్ కరణం నిర్మల, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### శాశ్వత భూహక్కు పత్రాల పంపిణీ

బాడంగి: ఎస్సీ కార్పొరేషన్ రెండు దశాబ్దాల కిందట కొనుగోలు చేసిన భూములను మండలంలోని 72 మంది ఎస్సీ లబ్ధిదారులకు పంపిణీ చేసింది. 82.18 ఎకరాల భూములను పంపిణీ చేసింది. డీ పట్టాల ద్వారా 67 మంది పేద రైతులకు 24.11 ఎకరాలు సమకూర్చింది. ప్రస్తుత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వాటిపై సర్వహక్కులు కల్పిస్తూ పత్రాలను అందజేసింది. ఇలా సంపూర్ణ హక్కులు పొందిన గ్రామాల్లో పూడివలస, పాల్తేరు ముగడ, భీమవరం గ్రామాల రైతులు ఉన్నారని తహసీల్దార్ అజురఫీజాన్ తెలిపారు. భూములు పొందిన వారికి అలజంగిలో ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు, ఆర్డీఓ ఎ.సాయిశ్రీ గురువారం అందజేసినట్టు చెప్పారు.

### రూ.కోటీ 90లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం



డి.గదబవలస-రాచగుమడాం మధ్య నిర్మించిన తారురోడ్డు

తెర్లాం: తెర్లాం – మెరకముడిదాం మండలాలను కలుపుతూ రూ.కోటి 90లక్షలతో నిర్మించిన తారురోడ్డు పనులు పూర్తయ్యాయి. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే కొన్ని దశాబ్దాల కలగా మిగిలిన తారు రోడ్డు పనులు ఎట్టకేలకు పూర్తి కావడంతో ప్రజలు, వాహనం చోదకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రహదారి నిర్మాణానికి కృషి చేసిన జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడుకు రెండు మండలాల్లోని గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

### విద్యాభివృద్ధికి కృషి

• ఎంఈఓ దుర్గారావు

వంగర: విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ వై.దుర్గారావు తెలిపారు. మండలంలోని అరసాడలో హిందీ, వంగరలో సోషల్ స్టడీస్ పాఠ్యాంశాలపై గురువారం సబ్జెక్ట్ కాంప్లెక్స్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రొగ్రాం(లిప్)లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులంతా విద్యార్థులు బాగా చదవడం, రాయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు ముద్దాడ రమణమ్మ, ఖండాపు జగదీశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సత్ప్రవర్తన కలిగి ఉండాలి

రేగిడి: ప్రతిఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని ప్రముఖ ఆధ్యాత్మిక వక్త ఎన్వీ రమణ అన్నారు. మండలంలోని దేవుదళ గీతాశ్రమంలో ఆధ్యాత్మిక గురువు గొర్లె దామోదరరావు ఆధ్వర్యంలో గురువారం దివ్య మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్త రమణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మెలగాలని, ప్రేమతో మాట్లాడాలని సూచించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### కథలతో బోధన చేపట్టాలి..



హిందీ స్కూల్ కాంప్లెక్స్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ ఈఓ బ్రహ్మాజీ

రాజాం: భాషోపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించేటప్పుడు కథలతో బోధన చేపట్టాలని డిప్యూటీ ఈఓ బ్రహ్మాజీ అన్నారు. మండలంలోని బొద్దాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహిస్తున్న హిందీ భాషోపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్‌ను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే విధానంపై ఆరా తీశారు. టీఎల్ఎం వినియోగంపై వివరాలు సేకరించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ గురుమూర్తితో పాటు పలు పాఠశాలల హిందీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ● ప్రజా సంక్షేమమే లక్ష్యం..



రాజాం : మాదిగవీధిలో రాత్రి బసలో భాగంగా నిద్రిస్తున్న ఎమ్మెల్యే జోగులు, శ్రీనివాసరావు, రాజరత్నం, సతీష్, చినబాబు, రాము, తదితరులు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని వక్తలు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. నాలుగున్నరేళ్లుగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సాగిస్తున్న పాలనను ప్రజలకు వివరించడంతో పాటు భవిష్యత్‌లో జగనన్న నాయకత్వం ఎందుకు అవసరమో తెలియజేసేందుకు వాడవాడలా గురువారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, తదితరులు ప్రజలతో మమేకమై గత టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనకు మధ్యనున్న తేడా వివరించారు. సంక్షేమం కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

– బొబ్బిలి/రాజాం నెట్‌వర్క్



తెర్లాం : కొరటాంలో పార్టీ జెండా ఎగరవేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తెంటు సత్యం నాయుడు, తదితరులు



రేగిడి : బూరాడలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్, ఎమ్మెల్యే కంబాల జోగులు, తదితరులు



బొబ్బిలి: మున్సిపాలిటీ 12వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీ కృష్ణారావు



వంగర: కింజంగిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు కరణం సుదర్శనరావు, కిమిడి ఉమామహేశ్వరరావు, తదితరులు.



సంతకవిటి: గోళ్లవలసలో సంక్షేమ లబ్ధిని తెలిపే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బాడంగి: మండలం గూడెపువలస సచివాలయంలో పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



రామభద్రపురం: కోటశిర్లాం సచివాలయం వద్ద సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతి,అధికారులు

# ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన



ధాన్యం కొనుగోలు విధి విధానాలపై బ్రోచర్లు పంపిణీ చేసిన ఏఓ

బాడంగి: ప్రభుత్వం రైతుల నుంచి ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని అందుకు ప్రతీ రైతు కొన్ని నియమ నిబంధనలు పాటించాలని ఏఓ కె.శిరీష అన్నారు. మండలంలోని రేజేరు గ్రామ రైతుభరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు, రబీ రాగుల సాగుపై రైతులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాతూ రైతులు ధాన్యంలో మట్టి, వ్యర్థాలు, తేమ లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. జీపీఎస్ ఉన్న వాహనాలలోనే ధాన్యం మిల్లులకు రవాణా చేయాలని, ధాన్యం లోడింగ్ అయిన తరువాత తప్పినసరిగా రైతు బయోమెట్రిక్ వేయాలని అప్పుడే ఎఫ్‌టీఓ పత్రం రైతుకు ఇవ్వడం జరుగుతుందన్నారు. వైస్ ఎంపీపీ బొమ్మినాయని రమేష్, వీఏఏ సాయి కుమార్, రైతులు పాల్గొన్నారు.

# ఆర్‌బీకే ప్రారంభం



ఆర్‌బీకే భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్, ఎమ్మెల్యే జోగులు, తదితరులు

రాజాం: మండలంలోని అంతకాపల్లిలో నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యే కంబాల జోగులు గురువారం ప్రారంభించారు. రూ.24 లక్షల అంచనా వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించినట్లు సర్పంచ్ వాకముల్ల చిన్నంనాయుడు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిన్నంనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు బొరోతు కాంతారావు, వైఎస్సార్‌సీపీ రాజాం రూరల్ కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు బండి నర్సింహులు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, వంగర మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కోనారి అప్పారావు, దబ్బాడ వెంకటరమణ, జేసీఎస్ కన్వీనర్ కామెదుల శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ ఏడీఏ కె.చంద్రరావు, వ్యవసాయ శాఖ ఏఓ రేణుకా సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

**అన్నదాతకు అండగా ప్రభుత్వం**

రాజాం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ, శాసనమండలి విప్ పాలవలస విక్రాంత్ అన్నారు. మండలంలోని అంతకాపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా విక్రాంత్ మాట్లాడుతూ, గత టీడీపీ ప్రభుత్వం రైతులను దగా చేసిందన్నారు. రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక రైతు సంక్షేమం కోసం పరితపిస్తున్నాడని చెప్పారు. ఎమ్మెల్యే కంబాల జోగులు మాట్లాడుతూ, రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ ఉపకరణాలు అందించడమే కాకుండా ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో ఒక వ్యవసాయ అధికారిని నియమించి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాదీ సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. రైతుభరోసా పథకంలో భాగంగా రైతుకు అందిస్తున్న 13,500 రూపాయలు పెట్టుబడికి ఉపయోగపడుతున్నాయన్నారు.

# జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం

• ఎమ్మెల్యే కంబాల



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

వంగర: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గీతనాపల్లి గ్రామంలో గురువారం పర్యటించారు. సర్పంచ్ నెయిగాపుల శివరామకృష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎమ్మెల్యే, తదితరులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అర్హత ఉండి పథకాలు ఎవరికైనా అందకపోతే వెంటనే తెలియజేయాలన్నారు. ఈ ప్రభుత్వంలో అన్నివర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని చెప్పారు. సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. నవరత్నాల పథకాలతో పాటు ఇతర సంక్షేమ పథకాల ద్వారా సుమారు 3 లక్షల కోట్ల రూపాయలు ప్రజల ఖాతాలకు జమ చేసినట్లు చెప్పారు. సంక్షేమ పాలనను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని తెలిపారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు అండ్ కో వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, జేసీఎస్ మండల కన్వీనర్ కిమిడి ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు కిమిడి సన్యాసినాయుడు, యలకల వాసునాయుడు, ఎంపీడీఓ హనుమంతు శశిభూషణరావు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

### దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ



ట్రైసైకిళ్లు అందుకున్న దివ్యాంగులతో శాసనమండలి విప్ విక్రాంత్, ఎమ్మెల్యే జోగులు

రాజాం: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన 124 మంది దివ్యాంగులకు శాసనమండలి విప్ పాలవలస విక్రాంత్, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు ఉపకరణాలు పంపిణీ చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, ఉపకరణాలను లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాసూరి శంకరరావు, ఈఓపీఆర్‌డీ వి. శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ రూరల్ కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు బండి నర్సింహులు, వైస్ ఎంపీపీలు యాలల వెంకటేష్, నక్క వర్షిణి, సర్పంచ్ వంజరాపు విజయ్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు వాకముల్లు చిన్నంనాయుడు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కోనారి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంథాలయ వార్షికోత్సవం

రాజాం: పట్టణంలో అమ్మవారికాలనీ వద్ద శాఖా గ్రంథాలయ దశమ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠకులకు వివిధ రకాల పాటలు, ఆటలు, క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రాజాం రెడ్‌క్రాస్ చైర్మన్ కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, ఎంఈఓ యాగాటి దుర్గారావు గ్రంథాలయాల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ జిల్లా కార్యదర్శి బుర్రి కుమార్, గ్రంథాలయ అధికారి వై.అమర్నాథ్, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్, గ్రంథాలయ సిబ్బంది రమణమ్మ, డోలపేట బీడీసీ నిర్వాహకులు జగదీశ్వరరావు, మల్లికార్జునకాలనీ బీడీసీ నిర్వాహకులు రాము, తదితరులు పాల్గొన్నారు.

# పట్టాల పంపిణీ



పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, ఆర్డీఓ, తదితరులు

బొబ్బిలి: మండలంలోని అలజంగిలో జగనన్న దళిత సంపూర్ణ భూహక్కు పథకంలో భాగంగా లబ్ధిదారులకు భూహక్కు పత్రాలు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ కార్పొరేషన్ తాకట్టులోని భూములు, 20 ఏళ్ల పాటు అనుభవంలో ఉన్న అసైన్డ్ భూములు, అతుకుబడి భూములను సాగు చేస్తున్న దళితులకు సర్వహక్కులూ కల్పిస్తూ పట్టాలు అందజేయడం గొప్ప విషయమన్నారు. మహిళల పేరిట పట్టాలు ఇస్తున్నందున, మహిళా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్డీఓ ఎ. సాయిశ్రీ మాట్లాడుతూ, 20 సంవత్సరాల పాటు స్వీయానుభవంలో ఉన్న దళితులకు సర్వహక్కులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అవకాశాన్నిచ్చిందన్నారు. 1999 నుంచి 2004 వరకు జిల్లాలోని 305 మంది దళితుల కోసం 255 ఎకరాలు కొనుగోలు చేసినట్టు చెప్పారు. అనంతరం తహసీల్దార్ డోల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.

## సంక్షిప్తంగా...

**ఘనంగా లక్ష కుంకుమార్చన**

సంతకవిటి: మండల పరిధిలో మద్దూరు రామయ్య అగ్రహారంలోని రమాసహిత సత్యనారాయణ స్వామి దేవాలయం ఆవరణలో లక్ష కుంకుమార్చన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహిచారు. వేద పండితుడు శంకరనారాయణ శర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
కుమార్చనకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు.

**గురజాడ సంస్కరణాభిలాషి**

రాజాం సిటీ: కులమతాలే సమాజ ప్రగతికి అడ్డుగోడలని భావించి తన రచనల ద్వారా తెలియజేసిన గురజాడ అప్పారావు గొప్ప సంస్కరణాభిలాషి అని వెలుగు సాహితీ సంస్థ వ్యవస్థాపకుడు శాసపు రామినాయుడు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభ్యుదయవాది, మహాకవి గురజాడ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కన్యాశుల్కం నాటకంలో అప్పటి సమాజంలో జరుగుతున్న మోసాలను కళ్లకు కట్టినట్లు చూపించారన్నారు. అనంతరం రామినాయుడును కళాశాల సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.స్వప్నహైందవి, పి.సూర్యారావు, ప్రసాదరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

**భగవద్గీత 11వ అధ్యాయంపై పోటీలు**

రాజాం సిటీ: భగవద్గీత 11వ అధ్యాయంపై ఈ నెల 17న వికాసతరంగిణి సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి టీటీవీ రమణమూర్తి అన్నారు. గురువారం స్థానిక వికాసతరంగిణి కార్యాలయంలో పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 3 నుంచి 5 సంవత్సరాల విద్యార్థులు 11వ అధ్యాయంలోని ఏవైనా ఐదు శ్లోకాలు చూడకుండా చెప్పాలన్నారు. 2 నుంచి 5వ తరగతి విద్యార్థులు మొదటి 25 శ్లోకాలు.. 6,7 తరగతి విద్యార్థులు అధ్యాయంలోని అన్ని శ్లోకాలు.. 8,9,10 తరగతుల విద్యార్థులు ఆ అధ్యాయంలోని ఏ నంబర్ చెబితే ఆ శ్లోకంతో పాటు భావం కూడా చెప్పాలన్నారు. కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు ఎ.నీలకంఠం, ఎం.గణేష్, ఎం.మన్మథరావు, పి.రాంబాబు, ఎ.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**ప్రకృతి పద్ధతులతో మెరుగైన పంటలు**

రాజాం: ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో వర్షాభావ ప్రాంతాల్లో కూడా మంచి పంటలు పండించవచ్చునని ప్రకృతి వ్యవసాయం ఎన్ఎఫ్ఏ రేఖ అన్నారు. మండలంలోని గార్రాజుచీపురుపల్లిలో యూనిట్ పరిధిలో ముద్దాడ జోగివలసలో బీడుభూమిలో వర్షాభావ పరిస్థితిల్లో విత్తనాలు మొలకెత్తడానికి అనువుగా ఉండే విత్తన గుళికలు తయారుచేసి మహిళా రైతులకు అవగాహన కల్పించారు. ఈ విధానం వల్ల బంజరు భూముల్లో వరి వేసిన తర్వాత భూమిని ఖాళీగా ఉంచకుండా ఏదో ఒక పంటతో భూమిని కప్పి ఉంచడం జరుగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో ఎల్‌వన్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

**రీసర్వే సక్రమంగా చేయాలి**

సరుబుజ్జిలి: భూముల రీసర్వే సక్రమంగా నిర్వహించాలని బూర్జ మండల సచివాలయం కోఆర్డినేటర్ గుమ్మిడి రాంబాబు తెలిపారు. తోటవాడ గ్రామంలో గురువారం భూముల రీసర్వేను ప్రారంభించారు. భూముల వివరాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులను కోరారు. స్థానిక సర్పంచ్ సూర ఆనందరావు, ఉపసర్పంచ్ వెంకటరావు, రైతులు పాల్గొన్నారు.